31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 26 జూన్ 2026 పేజీలు : 8

### రైతులకు యూరియా సకాలంలో అందేలా

## చర్యలు తీసుకోవాలి

- పక్కా ప్రణాళికతో వ్యవసాయ శాఖ సన్నద్ధంగా ఉండాలి
- యూరియా సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ చిత్రా మిశ్రా




**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 25 :** వానాకాలం వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు యూరియా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వ్యవసాయ శాఖ అధికారులు, ఏడీఏలు, సహకార శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ -2లో

### డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడంలో

## యువత భాగస్వాములు కావాలి






- ప్రతి ఒక్క విద్యార్థి యాంటీ డ్రగ్స్ వారియర్‌గా పనిచేయాలి
- ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి.
- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 25:** యువత సమాజం నుంచి మంచి విలువలను మాత్రమే నేర్చుకోవాలని, చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గురువారం జగిత్యాల పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీఅశోక్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యక్తిగత ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను, సామాజిక విలువలను, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని అన్నారు. యువత జీవితంలో విజయాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ అనే మూడు సూత్రాలను పాటించాలని సూచించారు. కొంతమంది యువకులు ఆసక్తి, స్నేహితుల ఒత్తిడి లేదా తప్పుడు ప్రచారాలకు ఆకర్షితులై డ్రగ్స్ వైపు మొగ్గు చూపుతున్నారని, అలాంటి నిర్ణయాలు జీవితాన్ని చీకటిలోకి నెట్టివేస్తాయని హెచ్చరించారు. "డ్రగ్స్‌లో మొదటి అడుగు సరదాగా ప్రారంభమవుతుంది.. చివరి అడుగు జీవితాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యాపారులు యువతనే లక్ష్యంగా చేసుకుని "ఒక్కసారి ప్రయత్నించు.. ఏం కాదు" లేదా "ఇది ఫ్యాషన్" అంటూ మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తులు మరియు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ -2లో



### ఎస్ఐఆర్ ప్రక్రియను

## పారదర్శకంగా నిర్వహించాలి

కలెక్టర్ బి.సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 25 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను -2లో

### ఎస్ఐఆర్ ప్రక్రియను

## పకడ్బందీగా నిర్వహించాలి

- గామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి
- అదనపు కలెక్టర్ బి.ఎస్ లత



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 25 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు. గురువారం మల్లాపూర్ మండలం ముత్యం పేట గ్రామంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా -2లో

### సీజనల్ వ్యాధులపై

## అవగాహన కల్పించాలి

- వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 25 :** సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ గురు వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఔట్ పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్, మందులు ఇచ్చే గది, ఇన్ పేషెంట్ వార్డు పరిశీలించి.. రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలని, గర్భిణులకు క్రమం తప్పకుండా అన్ని పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

## వధువుకు 'ఆడబిడ్డ గౌరవ పథకం' అందించిన సర్పంచ్



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జూన్ 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లెలో కాళ్ల తిరుపతి, రాజేశ్వరి దంపతుల కూతురు కాళ్ళ అనూష,మహేష్ వివాహవేడుక గురువారం జరుగగా గ్రామసర్పంచ్ దోరిశెట్టి మల్లేశం పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడంతో పాటు గ్రామంలో నూతనంగా ప్రవేశపెట్టిన " ఆడబిడ్డ గౌరవ పథకం" కిట్టు ను వధువుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కొమిరె రమేష్, దోరిశెట్టి తిరుపతి,కొల్లూరి జితేందర్, ధర్మాజీ గంగారం, మేడి మల్లేశం పత్తిపాక మల్లేష్, వెంకటేష్,దోరిశెట్టి రాజయ్యతదితరులుపాల్గొన్నారు.రాజక్కపల్లె గ్రామ ఆడబిడ్డలను గౌరవించుకోవాలనే ఉద్దేశంతో వివాహ వేడుకలో నూతన వధువు కు ఈ గౌరవ పథకం ద్వారా చిరుకానుకను అందజేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు.

## కర్ణ వేదనంలో పాల్గొన్న... మాజీ మున్సిపల్ చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్ కుమార్తె కర్ణ వేదన మహోత్సవంలో మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈమెతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ శంకర్, కమాన్ పూర్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మంథని మాజీ ఎంపిపి ఏగోలపు కమల - శంకర్ గౌడ్, సిద్ధిపల్లె మాజీ ఉప సర్పంచ్ జాబు సతీష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాచకొండ రవి, ఆకనపల్లి సుధాకర్ గౌడ్, ఎలాబోయిన రాం మూర్తి, జాబు శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి....** పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా మల్లాపూర్ మండలంలోని ఇందిరా నగర్ గ్రామంలో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిధిలో ఉన్న సర్వే అండ్ బౌండరీ యాక్ట్ , 1923 గురించి, సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఈ గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఏ.డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్, సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రహరీ నిర్మాణం

**-సీపీ గౌష్ ఆలం**
**-ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ల (కూలింగ్ గ్లాసెస్) పంపిణీ**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 25 :** నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ నూతన ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణ పనులకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మరియు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం స్థానిక కార్పొరేటర్ టింకు, కార్పొరేటర్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మరియు సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. నగరంలో శాంతిభద్రతలతో పాటు ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు మౌలిక వసతుల కల్పనలో భాగంగా మున్సిపల్ నిధులతో ఈ ప్రహరీ గోడను నిర్మిస్తున్నట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను మరింత సురక్షితంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్మాణం దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ పోలీస్ శాఖకు, మున్సిపల్ కార్పొరేషన్‌కు మధ్య ఇదే రకమైన సమన్వయం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ల పంపిణీ:**

శంకుస్థాపన కార్యక్రమం అనంతరం,నిరంతరం రోడ్లపై ఉంటూ ఎండ,ధూళిని లెక్కచేయక విధి నిర్వహణలో నిమగ్నమయ్యే ట్రాఫిక్ అధికారులు,సిబ్బంది సంక్షేమం కోసం ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. సిబ్బంది కంటి ఆరోగ్య రక్షణకై సీపీ గౌష్ ఆలం చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్లను (కూలింగ్ గ్లాసెస్)అందజేశారు.కఠినమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా విధి నిర్వహణకు కట్టుబడి పనిచేస్తున్న సిబ్బందిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి,ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు సంజీవ్, అంజయ్య,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సకాలంలో అందేలా...

**మొదటి పేజీ తరువాయి...** సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 556 కేంద్రాల ద్వారా యూరియా సరఫరా జరుగుతోందని, వాటిలో 170 ప్రభుత్వ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2 లక్షల 98 వేల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, గత నాలుగు రోజుల్లో దాదాపు లక్ష పదివేల బస్తాలు రైతులకు పంపిణీ చేసినట్లు చెప్పారు.యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులకు 48 గంటల్లోగా యూరియా అందించాలని అధికారులను ఆదేశించారు. బుకింగ్ విధానం తెలియని రైతులకు వ్యవసాయ అధికారులు, సిబ్బంది సహాయం చేసి నమోదు చేయించాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సరఫరా ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, యూరియా పంపిణీ కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని చెప్పారు. ఏవైనా సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటే ముందస్తుగా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, డీసీఓ రామానుజాచార్యులు, ఇన్‌చార్జి సీఈఓ పవన్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడంలో ...

**మొదటి పేజీ తరువాయి....** చేసినా, వారు ఎంత సన్నిహితులైనా ధైర్యంగా "నో" చెప్పాలని, ఆ ఒక్క నిర్ణయం జీవితాన్ని పెద్ద ప్రమాదం నుంచి కాపాడుతుందని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించిందని, డ్రగ్స్ విక్రయాలు, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి ఎస్ చెప్పండి అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. డ్రగ్స్ నివారణలో యువత పాత్రపై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,ఇన్‌స్పెక్టర్ లు శ్రీనివాస్, కరుణాకర్, ఎస్ఐలు మల్లేశం, కుమారస్వామి, సదాకర్, సుప్రియా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను...

**మొదటిపేజీ తరువాయి...** క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ షాదబ్ హకీమ్, సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), జూన్-25 :** పెద్దపల్లి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సీపీడీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదును పకడ్బందీగా నిర్వహిం చాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలకు హాజరయ్యే ప్రతి చిన్నారికి నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలకు పాలు, కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు.గర్భిణీ మహిళలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి అక్కడే భోజనం చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వారికి పాలు, కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించి మాతా, శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బాలింతలకు కూడా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సకాలంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు.

# పాత బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 25 :** పాత బస్టాండ్ చౌరస్తా వద్ద గత 40 ఏళ్లుగా పెట్రోల్ బంక్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగిత్యాల ప్రజాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు సూరజ్ శివశంకర్ అన్నారు.గురువారం ప్రజాభివృద్ధి సేవా సంఘం సభ్యులు సమావేశాన్ని నిర్వహించి పాత బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మవాడ,గంజ్, కొత్తవాడ,హనుమాన్‌వాడ, బ్రాహ్మణ వాడ, రైతుబజార్,విద్యానగర్, సంతోష్



నగర్,అశోక్‌నగర్,మోచివాడ తదితర కాలనీల ప్రజలకు,అంబులెన్స్‌లు, ఆటోలు,బైకులకు పెట్రోల్ కోసం 4 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఏరియా ఆసుపత్రి,కోర్టులు, కళాశాలలు, ఆర్డీఓ, మున్సిపల్ ఆఫీస్ ఉండటంతో రోజూ వేల వాహనాలు వస్తుంటాయని, కేవలం చిన్న వాహనాలకు మాత్రమే అనుమతి ఉండేలా పాత బస్టాండ్ ప్రక్కన పోలీస్ క్వార్టర్స్ పక్కన, ఏరియా ఆసుపత్రి పోస్టుమార్టం గది ప్రక్కన లేదా ఓల్డ్ హైస్కూల్ మూలమలుపు ధర్మపురి రోడ్డు పక్కన పెట్రోల్ పంపు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సూరజ్ శివశంకర్, పిల్లి బాలకృష్ణ, పడాల శ్రీనివాస్, గైని లచ్చన్న, రాజలింగం, రాజేశ్వర్, వెంకటాద్రి, దయాకర్, మల్లయ్య, అంజయ్య, రాధాకిషన్, ప్రభాకర్, రషీద్, కళావతి, కనకధార తదితరులు పాల్గొన్నారు.

# నూకపెల్లి డబుల్ బెడ్రూంల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

### -జిల్లా కలెక్టర్‌కు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ వినతి

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 25 :** నూకపెల్లి వద్ద నిర్మించిన 4350 డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించి, నివాసం లేని కారణంగా ఇళ్లు రద్దు చేస్తామన్న నోటీసులను వెనక్కి తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూకపెల్లి డబుల్ బెడ్రూం కాలనీలో బస్సు సౌకర్యం లేకపోవడం, కరెంటు, తాగునీటి సమస్యలు, మట్టి రోడ్లు, డ్రైనేజీ లేకపోవడం, స్కూళ్లు, దవాఖానా, మార్కెట్ అందుబాటులో లేకపోవడంతో లబ్ధిదారులు అక్కడ నివసించలేకపోతున్నారని ఆమె తెలిపారు.దీంతో ప్రజలు తిరిగి పట్టణంలో కిరాయికి ఉంటున్నారని,ఆటో ఛార్జీలు ఇంటి అద్దె కంటే ఎక్కువగా ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ఎటువంటి సదుపాయాలు కల్పించకుండా ఇళ్లు రద్దు చేస్తామని నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని బడుగు, బలహీన వర్గాలపై ఆంక్షలు విధించవద్దని కోరారు. ముందుగా స్కూల్, హాస్పిటల్, బస్సు సౌకర్యం, 24 గంటల విద్యుత్, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, పారిశుధ్యం కల్పించిన తర్వాత నివాసం గురించి నిర్ణయం తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

# యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు



### -విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఇబ్రహింపట్నం ఎస్ఐ నవిన్ కుమార్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (25) :** యువతకు డ్రగ్స్ కు బానిస కావద్దని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రక్స్, చెడువ్యసానాలు, చెడ్డువ్యక్తులతో స్నెహం ,సైబర్ నేరాల పట్ల అవ గాహన కల్పించారు. గంజాయి విక్రయం చెస్తె 1908,సెబర్ నెరాల బాధితులు 1930 టోల్ ప్రికి కాల్ చెయసయలని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. డయల్ 100 తదితర అంశల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ , కళాశాల సిబ్బంది , పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విషాదంలోనూ మహాదానం..!




### - నేత్రదానంతో ఇద్దరికి వెలుగులు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని దుర్గానగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ మంతెన రాజయ్య సతీమణి, జనసేన పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి మంతెన సంపత్ తల్లి మంతెన వెంకటలక్ష్మి (68) గుండెపోటుతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ ఆమె నేత్రాలను దానం చేసి మానవతా దృక్పథాన్ని చాటింది. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు,స్ఫూర్తి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి విజేందర్ సంయుక్త ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతురాలి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రదానంద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే అవకాశం కలిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నేత్రదాత వెంకటలక్ష్మికి ఘనంగా నివాళులర్పించారు.విషాద సమయం లోనూ నేత్రదానానికి అంగీకరించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన భర్త మంతెన రాజయ్య, కుమారుడు-కోడలు మంతెన సంపత్,వరలక్ష్మి,కుమార్తెలు సొప్పదండి శ్వేత-దుర్గాప్రసాద్, పట్నాల సుప్రజ-జగదీష్ కుమార్‌లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి,లగిశెట్టి చంద్రమౌళి,భీష్మాచారి, కే.ఎస్.వాసు, వెల్ది కవిత అనంత రాములు,శశికళ, తాడబోయిన రాములు,దేవి లక్ష్మీనర్సయ్య,అలాగే స్ఫూర్తి లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్,ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి,పి.మల్లికార్జున్, కజాంపురం రాజేందర్, కోదాటి ప్రవీణ్ కుమార్ తదితరులు అభినందించారు.

## సబ్ జైలులో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 26 :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జగిత్యాల స్పెషల్ సబ్ జైలులో ఖైదీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జైలు పర్యవేక్షణ అధికారి మొగిలేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, శారీరక,మానసిక,ఆర్థిక నష్టాలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాల దుష్పరిణామాలను వివరించే అవగాహన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఖైదీలు,సిబ్బందిచే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పంపితే పన్నుల మాఫీ

### -వర్షకొండ సర్పంచ్ పోనుకంటీ వెంకట్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (25) :** ప్రభుత్వ పాఠశాలకు పంపితే పన్నుల మాఫీ చేస్తామని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వర్షకొండ గ్రామ సర్పంచ్ పోనుకంటీ వెంకట్ అన్నారు.గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలసభ నిర్వహించారు.1-5 తరగతుల పిల్లలను స్థానిక ప్రభుత్వ బడికే పంపితే, సదరు లబ్ధిదారుల ఇంటి, నల్లా పన్నులను ఐదేళ్లపాటు పూర్తిగా మాఫీ చేస్తామని సర్పంచ్ వెంకట్ వినూత్నంగా ప్రకటించారు. పాఠశాల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ జయ, వార్డు సభ్యురాలు నవనీత, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్విధ్యర్డులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి దానం



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 25 :** నాగరం గ్రామంలో నూతన మహిళా సంఘ భవన నిర్మాణం కు అనుమతి రాగ స్థలం లేక పోవడంతో గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్ పాలక వర్గ సభ్యులు గ్రామ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత గడ్డం సత్యనారాయణ రెడ్డి కోరగా ఆయన స్పందించి తన స్వంత స్థలంలోని మహిళ సంఘ భవనంకు సరిపోయే భూమిని దానం చేసారు. గ్రామంలో ప్రజలు సామాజిక బాధ్యత తో ఉంటే మన గ్రామం తొందరగా అభివృద్ధి చెందుతున్నారు గతంలో కూడా గ్రామ పంచాయతికి భూమిని కూడా దానం చేయడం జరిగింది అని సత్యనారాయణ రెడ్డి గుర్తుచేశారు,ఈ భూదానం చేసిన దాత ను స్థానిక సర్పంచ్,పాలక వర్గం,గ్రామస్తులు వారిని అభిందిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్,గడ్డం సత్యనారాయణ రెడ్డి, ధోనూర్ సర్పంచ్ దాసరి పురుషోత్తం, తల్లపెల్లి మల్లేశ్,సురకంటి చుక్కరెడ్డి,గడ్డం అఖిల్ రెడ్డి, వెల్గొండ వెంకటేష్ మరియు పాలక వర్గం తదితరులు పాల్గొన్నారు.

### కోరుట్లలో అంకం రాహుల్ మృతిపై

# సీబీఐ విచారణ జరిపించాలని భారీ నిరసన

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 25 :** అంకం రాహుల్ మృతి/హత్య ఘటనపై న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల పట్టణంలో జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాహుల్ మృతిపై సీబీఐ విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. రాహుల్ స్వగ్రామమైన ఐలాపూర్‌తో పాటు కోరుట్ల పట్టణ పరిసర గ్రామాలు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు రెండు వేల మంది మహిళలు, యువకులు , సంఘ నాయకులు కార్యక్రమానికి హాజరై రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉ



జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘ అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ అధ్యక్షుడు కామర్తపు మురళి, ఆప్కో మాజీ చైర్మన్ గడ్డం జగన్నాథం, మెతుకు సత్యం, చిలుక నర్సప్ప, బీసీ సంఘాల అధ్యక్షుడు దాసు సురేష్, పద్మశాలి సంఘ నాయకులు అంబల్ల సుదర్శన్, రాపెల్లి సురేష్, గడ్డం మధు, ఆడెపు మధు, అంబెరి నాగభూషణం, గుంటుక విష్ణు, సాంబార్ ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు, సురభి నవీన్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొంతం రాజు, అన్నం అనిల్, మచ్చ కవిత, దారిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కోరుట్ల, రాయికల్ పట్టణాలతో పాటు మండలంలోని వివిధగ్రామాల పద్మశాలి సంఘ నాయకులు, యువజన విభాగం సభ్యులు, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొని రాహుల్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



## మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు





**చురకలు విలేకరి,కొడిమ్యాల ,జూన్ 25 :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురు వారం కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బొప్పాటి నారాయణ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్లకార్డుల ప్రదర్శన చేపట్టారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు, మద్యానికి దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.భాస్కర్, స్టూడెంట్ కౌన్సిలర్ పి. తిరుపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిన కార్యకర్తకు ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 25 :** ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇల్లు కోల్పోయిన బీజేపీ కార్యకర్త ఆసం సురేష్ కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు దామెర రామ సుధాకర్ రావు,తక్షణ సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని,అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని దామెర రామ సుధాకర్‌రావు హామీ ఇచ్చారు. వారి వెంట బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్,మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, బీజేవైఎం జిల్లా కార్యక్రమాల కో-కన్వీనర్ పూదరి పవన్,బీజేవైఎం పట్టణ నాయకులు మండలోజు సూరజ్, సోమిశెట్టి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

**చురకలు విలేకరి, ధర్మపురి,జూన్ 25 :** ధర్మపురి పట్టణంలో గురువారం జరిగిన పలు శుభకార్యాలకు మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ లు పాల్గొని శు



భాకాంక్షలు తెలియజేశారు. బుద్దేశపల్లెలో కడారి శశి గృహప్రవేశ కార్యక్రమం లో గుండి నర్సయ్య కూతురు వివాహ మహోత్సవ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాలలో అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు, వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్,మార్కెట్ చైర్ పర్సన్ చిలుముల లావణ్య,కౌన్సిలర్ ఒజ్జెల లక్ష్మణ్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ,కుటుంబ సభ్యులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

### గ్రామాలలో

# ఎస్ఐఆర్ సర్వే ప్రారంభం



**- 37 మంది బియల్ ఓలు,17 గ్రామలలో ఎస్ఐఆర్ సర్వే**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ,డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం ,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో గురువారం ఎస్ఐఅర్ సర్వే ప్రారంభం అయ్యింది. ఈసందర్భంగా ఇంటింట ఎస్ఐఅర్ సర్వే నిర్వహించాలని ఉన్నత అదికారుల అదేశలమేరకు గ్రామాల్లో ఇంటిఇంటికి వెళ్లిప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. కాగా, ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్‌కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కుటుంబ యజమాని ఎవరు?, ఆ ఇంట్లో ఉండే మొత్తం కుటుంబాలు ఎన్ని?అనే సమాచారం తెలియజేయాలి. ఈ సర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ,వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్‌లు సర్వే చేస్తున్నరు. మండలం లో 37 మంది బిఎల్ ఓ లు సర్వే చేస్తున్నరు. సర్వే పక్రియ ను ఎప్పటికప్పుడు ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ పరిశీలిస్తున్నరు.

## హామీ నిలుపుకుంటున్న కౌన్సిలర్..



**చురకలు విలేకరి,ధర్మపురి,జూన్ 25 :** ధర్మపురి పట్టణ 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన సమయంలో వార్డు పరిధి లో ఏ ఆడపిల్ల వివాహం జరిగిన మేనమామ కానుక గా 5016 రూపాయలు ఇస్తానని ఆ హామీని వార్డ్ కౌన్సిలర్ చిపిరిశెట్టి రాజేష్ నిలుపుకుంటున్నారు. ఈ నెల 21వ తేదీన వొజ్జల భానుజ -- మహేందర్‌ల వివాహానికి అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయిన 13వ వార్డు కౌన్సిలర్, ధర్మపురి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్ గురువారం వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, తన వార్డు పరిధిలో ఏ ఆడపిల్ల వివాహం జరిగినా తన వంతు ప్రోత్సాహంగా రూ.5,016 అందజేస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ, వధువు భానుజకు మేనమామ కట్నంగా రూ.5,016 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డు నాయకులు బొంగురాల వాసు,కాశెట్టి రాము, భాస్కర్, గడిపల్లి సత్యనారాయణ, మాదాసు కృష్ణ, శీలం విలాస్ పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో భీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇంచార్జీ సానా సురేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.



పుట్టిన రోజు సందర్భంగా మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ హాజరై సురేష్ చే క్ కట్ చేయించి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ శంకర్, కమాన్ పూర్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మంథని మాజీ ఎంపిపి ఏగోలపు కమల-శంకర్ గౌడ్, సిద్దిపల్లె మాజీ ఉప సర్పంచ్ జాబు సతీష్, గుండారం మాజీ వార్డు సభ్యురాలు అవునూరి భాగ్య-కిరణ్, లక్ష్మి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాచకొండ రవి,దండే రమేష్ ఠాగూర్, ఎలాబోయిన రాం మూర్తి,జాబు శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై 'ఛలో హైదరాబాద్'

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్**



**చురకలు ప్రతినిధి,వరంగల్, జూన్ 25 :** ఈనెల 29న హైదరాబాద్ ఐ.అండ్.పి.ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని దళిత,గిరిజన జర్నలిస్టులతో పాటు సామాజికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అక్రిడిటేషన్ల విషయంలో దళిత,గిరిజన జర్నలిస్ట్ లపై సామాజిక వివక్షతను చూపడంతో కార్డుల పంపిణి లో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యం కొనసాగిస్తూ దళిత,గిరిజన జర్నలిస్టులను పక్కన పెట్టే విధానాన్ని తక్షణమే విరమించాలని,అర్హులైన ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు దళిత,గిరిజన జర్నలిస్ట్ లకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ కమిటీలలో స్థానం కలిగించినప్పుడే దళిత,గిరిజన జర్నలిస్ట్ లకు న్యాయం జరుగుతోందని, దళిత,గిరిజన జర్నలిస్ట్ లకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తూ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల్లో చదువుకుంటున్న దళిత,గిరిజన జర్నలిస్టుల పిల్లలకు నూరుశాతం రాయితీ ప్రకటించాలని కోరారు. అనంతరం ముట్టడి కార్యక్రమానికి దళిత, గిరిజన జర్నలిస్టులు, దళిత, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక న్యాయవాదులు తమ మద్దతును ప్రకటించి,పెద్ద ఎత్తున పాల్గొని,కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని తెలిపారు.

# ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం

**-పరిశీలించిన యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తోర్తి అరవింద్**



**చురకలు విలేఖరి. తిమ్మాపూర్ జూన్ 25 :** ఈరోజు మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో 8వ డివిజన్ లోని 136వ బూత్ లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్ తో కలిసి యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తోర్తి అరవింద్ ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు మరియు సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తోర్తి అరవింద్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సక్రమంగా సేకరించి, ఓటరు జాబితాను తప్పులులేకుండా రూపొందించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే ప్రజలు బీఎల్ఓలు అందజేసే ఎన్యూమరేషన్ ఫారమలను పూర్తి వివరాలతో నింపి సమర్పించాలని ,18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని, ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ ధృవీకరించుకోవాలని తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** కమాన్‌పూర్ మండలం పెంచికల పేట గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని 220 ముదిరాజ్ కుటుంబాల ముదిరాజులు బోనాలు నిర్వహించుకున్నారు. వర్షాకాలం ప్రారంభంలో ప్రతి సంవత్సరం ముదిరాజులు పెద్దమ్మ బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం ఉదయం గ్రామంలో జోగు తిరిగి బియ్యాన్ని సేకరించి ఆ బియ్యాన్ని పెద్దమ్మ తల్లులకు బోనం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలోని ముదిరాజ్ మహిళలు తమ తమ ఇండ్ల నుండి డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను నెత్తిపై పెట్టుకుని ఊరేగింపు గా వెళ్లారు. అనంతరం పెద్దమ్మ తల్లులకు సమర్పించారు. ఈ సందర్భంగా పంటలు పండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవార్ల వద్ద వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాంధవులు భారీ ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించుకున్నారు.



## పచ్చునూర్‌లో ఎనిమరేషన్ ఫారం

# స్వీకరించిన ఎమ్మెల్యే దంపతులు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 25 :** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ తన స్వగ్రామం పచ్చునూరులో గురువారం ఎనిమరేషన్ పారాన్ని అధికారుల నుంచి తీసుకున్నారు. పచ్చునూరు , గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (సర్) నిర్వహించిన సందర్భంగా ఆయన తన సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధతో కలిసి ఎంఆర్వో, బీఎల్ఏలు, బీఎల్వోల నుంచి ఎన్యూమరేషన్ ఫారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన పౌరుడు భాగస్వామి కావాలని, తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన బాధ్యతను గుర్తించి ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, బీఎల్ఏలు, బీఎల్వోలతో కార్యక్రమం నిర్వహణపై వివరాలు తెలుసుకుని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు.

# జేఎన్టీయూ ఉద్యోగి బొబ్బిలి శ్రీనివాస్ మృతి

**-బొబ్బిలి శ్రీనివాస్ మృతి అందరిని కలిసివేసింది**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) జూన్ 25 :** అందరితో కలుపు గోలుగా వ్యవహరించే బొబ్బిలి శ్రీనివాస్ (57) మృతి మంథని పట్టణంలో అందర్నీ కలచివేసింది. ప్రస్తుతం జేఎన్టీయూలో విధులు నిర్వహిస్తున్న బొబ్బిలి (గట్టు) శ్రీనివాస్ మృతి చెందిన ఉసంఘటన చాలా బాధాకరమని తోటి ఉద్యోగులు, స్నేహితులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మంథనిలోని ఏ దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమం, భజన కార్యక్రమం జరిగిన శ్రీనివాస్ హాజరవుతుండేవారు. మంచి భజన పాటలతో అందరిని అలరించేవారు. ఈమధ్యనే మంథనిలో కొత్త బిల్డింగ్ కట్టుకొని హ్యాపీగా జీవిస్తున్న శ్రీనివాస్ భార్య తో ఎంతో అన్యోన్యంగా కలిసి జీవించేవారు. కూతురు అమెరికాలో స్థిరపడగా, కుమారుడు కూడా లండన్ లో ఉన్నత విద్యను అభ్యసించి ఈ మధ్యనే మంథని కి వచ్చాడు. పిల్లలు పూర్తిస్థాయిలో స్థిరపడి హ్యాపీగా ఉంటున్న సమయంలో అగస్మాత్తుగా శ్రీనివాస్ మరణించడం వారి కుటుంబ సభ్యులనే కాకుండా అందరినీ ఎంతో కలిసివేసింది. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని అతని శ్రేయోభిలాషులు కోరుతున్నారు.

# ఆర్టీసీ కండక్టర్ కోమలకు భారత రాజ్యాంగ పుస్తకం బహుకరణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** టీజీఎస్ఆర్టిసిలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న,కెంసారం కోమలకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు,ఎస్ వరుణ్ కుమార్,భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించారు. టీజి ఎస్ఆర్టీసిఎస్‌సిఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకురాలు,ఆర్టీసీలో కండక్టర్‌గా,విధులు నిర్వహిస్తున్న కెంసారపు కోమల,దళిత బహుజన అనగారిన వర్గాల సమస్యలపట్ల అంకితభావంతో పనిచేస్తు దళిత సాహిత్యాన్ని బహుజనులకు పరిచయం చేస్తున్న,ఎస్ వరుణ్ కుమార్ ను,హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా కెంసారపు కోమలకు భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాదారం వినయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శులు దాసరి ప్రభు దుప్పాడ,అప్పలరాజు తదితరులున్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తే ఫిర్యాదు చేస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** అధిక ఫీజులు మరియు నోట్ బుక్స్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందుల గురి చేస్తే ఉన్నతాధికారులకు రాష్ట్రమంత్రికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని విద్యార్థి నాయకుడు దిగంబర్ తెలిపారు. చదువుకునే బదులు చదువు కొనే స్థాయికి తీసుకువెళ్లద్దని మంథని పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు విజ్ఞప్తి చేస్తా ఉన్నాను అని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేయవద్దని తమ వద్ద బుక్స్ కొనాలని డిమాండ్ చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయి వెంటనే మంథని పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయకుండా పేద వ్యవసాయ కుటుంబాలకు సంబంధించిన తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేయ వద్దని ప్రైవేట్ స్కూళ్లను డిమాండ్ చేస్తున్నాను అని పేర్కొన్నారు. లేని ఎడల అధిక ఫీజులు మరియు తమ వద్ద బుక్స్ నోట్ బుక్స్ కొనాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీకి గురిచేస్తున్న వారిపై త్వరలో ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి మరియు డీఈఓ దృష్టికి తీసుకు వెళ్తానని తెలియజేస్తున్నాను.

# వైభవంగా భక్తాంజనేయ ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ఠోత్సవం

**-శిఖర ప్రతిష్ట, గణపతి, నాగదేవత, నవ విగ్రహాల ప్రతిష్ట**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 25 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లోని శ్రీ శంఖు చక్ర ఆదిపెరుమాండ్ల భక్త ఆంజనేయస్వామి ఆలయ పున నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది.మూడు రోజులుగా కొనసాగిన వేడుకల్లో భాగంగా చివరగా ఈ రోజున యజ్ఞాచార్యులు శ్రీమాన్ వానమామలై పవన్ కుమార్ ఆచార్యులు నిర్వాహణలో గణపతి,నాగదేవత,నవ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంతోపాటు శిఖర ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.యజ్ఞాచార్యులతోపాటు ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి,తిరునగిరి చక్రధరస్వామి,సహాయ అర్చకులు లక్ష్మీవర్ధన్,హర్షవర్ధన్,విష్ణువర్ధన్లచే మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆలయంగా పేరున్న భక్తాంజనేయస్వామి ఆలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు, చుట్టు పక్కన గ్రామాల భక్తులు, కరీంనగర్ భక్తులు భాగస్వాములై ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. ప్రతిష్ఠోత్సవంలో భాగంగా ఈ రోజు ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేశారు.ఈ రోజున ఉదయం గణపతి, నాగదేవత,నవగ్రహా విగ్రహా,యంత్ర ప్రతిష్ట,ధ్వజస్తంభ,శిఖిఖ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా కన్నుల పండువగా నిర్వహించారు.ప్రతిష్ట అనంతరం ఆలయ కమిటీని,భక్తులకు యజ్ఞాచార్యులు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాద వితరణ,గావించారు. ఆలయ నిర్మాణానికి ఐదుగుంటల స్థలాన్ని విరాళంగా అందించిన ముస్సునూరి రాంకిషన్ రావుకి వారి కుమారులకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ ఆవరణలో అన్నప్రసాత వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శితో పాటు పాలకవర్గం, సభ్యులు.దాతలు,మాజీ ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అప్రమత్తత అవసరం

**-త్రైపాక్షిక సమావేశంలో డిఎంఎస్ వెల్లడి**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** ఉద్యోగులు ఎల్లప్పుడూ అప్రమత్తతో విధులు నిర్వహించాలని హైదరాబాద్ రీజియన్-2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) డాక్టర్ సాగేష్ కుమార్ మాధవన్ రామచంద్రన్ అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని రామగిరి మండలం సెంటినరీకాలనీ సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు గురువారం గుర్తింపు సంఘం (ఎఐటియుసి) డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు అధ్యక్షతన నిర్వహించిన 20వ ఏరియా స్థాయి త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశంలో భాగంగా ముందుగా ఎస్ ఎం ఎస్ ఫ్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.శంకర్ గత త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఏరియాలో, అదే విధంగా సింగరేణి సంస్థ వ్యాప్తంగా గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన వివిధ రకాల ప్రమాదాల గణాంకాలు తెలియజేశారు.ఏరియాలో ప్రమాదాలు జరగకుండా భద్రతా పరంగా వివిధ గనులు,విభాగాలలో తీసుకుంటున్న చర్యలను ఎస్వోటు జియం బండి సత్య నారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తదుపరి వివిధ గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వారి తనిఖీలో దృష్టికొచ్చిన విషయాలను తెలియజేశారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ తరఫున హాజరైన అధికారులు మాట్లాడుతూ వారి తనిఖీలో దృష్టికొచ్చిన అంశాలు తెలియజేసి, పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా కొలిపాక నాగేశ్వరరావులు మాట్లాడుతూ డి.జి.ఎం.ఎస్. అధికారులు అందించిన సూచనలు తప్పకుండా పాటిస్తామని, భద్రతా పరంగాలోటు పాట్లు రాకుండా చూస్తామని,అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు.తదుపరి గనుల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ వారి రోజూ వారి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేవని,పని ప్రదేశాల్లో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రతా పరంగా యాజమాన్యం తీసుకునే నిర్ణయాలకు వారి సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు.ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు.రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ యం.మల్లయ్య, రెస్క్యూ విభాగం జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రమాదరహిత సంస్థగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు.అనంతరం డి.ఎం.ఎస్.(మైనింగ్) డాక్టర్ సాగేష్ కుమార్ మాధవన్ రామచంద్రన్ మాట్లాడుతూ భద్రత పట్ల నిర్లక్ష్యం చేయొద్దని,పని ప్రదేశాలను ఎప్పటి కప్పుడూ తనిఖీ చేస్తూ ప్రమాదాల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు.భద్రత విషయంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర కీలకమని,విషయాలను యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రమాదరహిత వాతావరణం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు.ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా సదుపాయాలపై దృష్టి పెట్టాలని, సౌకర్యాలలో ఎలాంటి లోటు పాట్లు తలెత్తకుండా చూడాలని, అందరు కలిసి కట్టుగా విధులు నిర్వహి స్తున్న జీరో హామ్ ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు. గుర్తింపు సంఘం (ఎఐటియుసి) డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఉద్యోగులం దరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో కూడిన విధులు నిర్వహిం చాలని కోరారు.భద్రత విషయంలో యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుం టుందని, గత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు.నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు అధికారులు,సూపర్వైజర్ల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ఉద్యో గుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ప్రత్యేక శ్రద్ధవహించాలని సూచించారు. సమావేశంలో డిడియంఎస్ (మైనింగ్) దీపక్ కుమార్ ప్రభాకర్,డిడియంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి,డిడిఎంఎస్ (మెకానిక్) డాక్టర్ కౌశిక్‌సేన్‌గుప్తా, ఎస్వోటుజియంలు బండి సత్యనారా యణ,యం.రామ్మోహన్,ఏరియా ఇంజినీర్లు ఉదయ భాస్కర్,దూప్ సింగ్,ప్రాజెక్ట్ ఆఫీసర్లు రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్,వివిధ గనుల మేనేజర్లు,ప్రాజెక్ట్ ఇంజనీర్లు, విభాగాల అధిపతులు,అధికారులు, సేఫ్టీ ఆఫీసర్లు, సంక్షేమ అధికారులు,వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు,మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టర్ల ప్రతినిధులు,కార్మిక సంఘాల నాయకులు,ప్రాజెక్ట్, పిట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలకు అదనపు డార్మెటరీ మంజూరు

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 25 :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య పెరగడంతో వసతి ఇబ్బందులు తలెత్తాయి. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థినుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్ వెంటనే అదనపు డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేస్తూ గురువారం ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త డార్మెటరీతో విద్యార్థినులకు మరిన్ని వసతులు అందుబాటులోకి రానున్నాయి.

## డ్రగ్స్‌పై అవగాహన..విద్యార్థులతో ర్యాలీ..

**-ఎస్ఐ ఆవుల తిరుపతి**



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 25 :** రాష్ట్ర యాంటీ డ్రగ్స్‌వీక్‌లో భాగంగా గురువారం డ్రగ్స్ పై వీణవంక మండల కేంద్రంలో అవగాహనతో పాటు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించిన వీణవంక పోలీసులు ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు.డ్రగ్స్ వాడితే పోలీసులకు సమాచార ఇవ్వాలని సూచించారు.డ్రగ్స్ వాడకంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని తెలియజేశారు.విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ప్రజా ప్రతినిధులు,నాయకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా, వినియోగ నిర్మూలనే లక్ష్యంగా విస్తృత తనిఖీలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 25 :** యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలో ఈరోజు నార్కోటిక్ డాగ్ సహాయంతో కిరాణా దుకాణాలు, పాన్ షాప్‌లు, బస్టాండ్ , విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ....జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగా పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు, బస్టాండ్‌లు వంటి ప్రజా రద్దీ ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలాల సహాయంతో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని,వాటి దుష్పరిణామాలపై ప్రజలు, విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111 కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయండి. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## టీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 25 :** సిరిసిల్ల పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుంటుక సంపత్ ఆధ్వర్యంలో గురువారం పద్మశాలి నాయకులు. వివిధ పార్టీల నుండి తెలంగాణా రక్షణసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవితక్క చేతులమీదుగా కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.సిరిసిల్ల పట్టణానికి చెందిన పద్మశాలి వివిధ పార్టీల నాయకులు అంబటి శెంకర్.సిరిపురం గంగరాజాం.ఇప్పకాయల రాజు.మ్యాన భాస్కర్. తడుక కమలాకర్ చేరారు.పార్టీలో చేరిన వారికి టీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి గుంటుక సంపత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెన్షనర్ల సమస్యలు పట్టవా

**-టిపిసిప రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**




**చురకలు విలేకరి, జగిత్యాల,జూన్ 25 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకరంగా జూన్ 25 న ప్రారంభించిన ఇన్సూరెన్స్ పథకముతో పెన్షనర్లకు ఎలాంటి ఉపయోగం లేదని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ కార్యాలయంలో విలేకరుల తో అయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటిస్తున్నట్టు ఒక కోటి 20 లక్షలు పెన్షనర్లకు వర్తించదని , ఫైనాన్స్ శాఖ వారు ప్రకటించిన యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ విధి విధానాల్లో ఉందన్నారు..వాటిని ఒకసారి పరిశీలిస్తే అది తేటతెల్లమవుతుందన్నారు.సెంట్ సత్కార్ బ్యాంకు వారు 15 లక్షల నుండి 30 లక్షల వరకు, ఇండియన్ బ్యాంక్ వారు 60 లక్షలు వరకు యాక్సిడెంటల్ పాలసీ, పెన్షన్ 40,000 పైగా వస్తుంటే వారికి కోటి రూపాయలు (చనిపోతే) ఇచ్చేందుకు అంగీకరించినట్లు తెలుస్తోందని వారికొస్తున్న పెన్షన్ ఆధారంగా కూడా యాక్సిడెంట్ పాలసీ రూపొందించారని, ఇది పెన్షనర్లకు ఏ విధంగానూ ఉపయోగం లేదని . 70 సంవత్సరాల వయసు దాటిన వారికి ఇది అసలు ఉపయోగపడదని,పెన్షనర్లందరూ నూతన హెల్త్ పాలసీకి సంబంధించి విధివిధానాలు ఎప్పుడు విడుదల అవుతాయో అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని, పెన్షన్ నందు 1.5% కోత విధించినా నోరు మెదపక భవిష్యత్తు బాగుంటుందని రెండు రోజుల్లో, వారం రోజుల్లో స్వేచ్ఛగా ఏ కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవచ్చని ఆశ పడ్డారని ప్రభుత్వం చెప్పిన మాటలు ఇప్పుడు నీటి మీద రాతల్లా మారాయని,ఇంకొక ఐదు రోజుల్లో పెన్షన్ నుంచి మరొక సారి 1.5% కోతకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అనేక రాష్ట్రాల్లో ఉన్నటువంటి హెల్త్ పాలసీని పరిశీలించామని, దానిలో మెరుగైన విధానాన్ని ఇక్కడ అమలుపరుస్తామని చెప్పిన ప్రభుత్వం మరి ఉద్యోగుల ,పెన్షనర్ల హెల్త్ పాలసీ కు సంబంధించి ఎందుకు ఇంత ఆలస్యం అని ప్రశ్నించారు. ఇది పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని, కమిటీ అని ఒకటి వేశారని, దాని మీటింగ్ ఎప్పుడు జరుగుతుందో ఎవరికి అర్థం కాదని,పెన్షన్ లో కోత విధించినప్పటినుండి వందలాదిమంది పెన్షనర్లు ఆస్పత్రిలో చేరారని కొంతమంది సరైన వైద్యమందక చనిపోయిన వారు కూడా ఉన్నారని, లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకున్న వారు కూడా ఉన్నారని, ఈ బాధ ,పరిస్థితి ఇంకెన్నాళ్లని, ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన ఐదు డిఏలు, పే రివిజన్ కమిటీ రిపోర్టు అవన్నీ ఇప్పుడు చర్చల్లో లేవని అసలు విషయాలను పక్కదారి పట్టించేందుకు ఇన్సూరెన్స్ అని కమిటీ అని కాలయాపన చేయడమేనని, . ఏ సమస్యకు ముగింపు పలకటం లేదని, ఇంకా జాప్యం చేయవద్దని తమ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ తరపున రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావ్, ఎం డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే. సత్యనారాయణ, బొబ్బటి కరుణ,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివా నందం, మెట్పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, మల్యాల అధ్యక్షులు యా కూబ్, కార్యదర్శి వీరారెడ్డి,వివిధ మండలాల ప్రతినిధులు ఎం. డి. ఇక్బల్, సయ్యద్ యూసుఫ్, రజాక్, అబ్రహం, మధుసూదన్ లు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**-హానికరమైన విషయాలకు ధైర్యంగా నో చెప్పండి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 25 :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా గురువారం ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పేట ఎస్సై2 రజాక్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల మానసిక సమతుల్యత దెబ్బతిని,కుటుంబ సభ్యులతో పాటు సమాజానికీ ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. సాధారణంగా చిన్న ఆసక్తితో సిగరెట్, లేదా ఇతర మత్తు పదార్థాలను ప్రయత్నించడం ప్రారంభమై క్రమంగా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందని ఎస్ఐ హెచ్చరించారు.ఈ వ్యసనాల కారణంగా కొందరు దొంగతనాల వంటి నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. యువత చిన్న వయస్సు నుంచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థులకు పాఠ్యాంశాల తో పాటు జీవితానికి అవసరమైన విలువలను కూడా బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎస్ఐ పేర్కొన్నారు.ముఖ్యంగా తమకు నచ్చని లేదా హానికరమైన విషయాలకు ధైర్యంగా నో చెప్పడం నేర్చుకోవాలని సూచించారు. చిన్నప్పటి నుంచే నోచెప్పే అలవాటు పెంపొందితే భవిష్యత్తులో సరైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తులుగా ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డిపేట ఎస్సై-2 రజాక్ కానిస్టేబుల్ బాబయ్య,కాలేజీ ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# మత సామరస్యానికి ప్రతీకగా మొహరం

**-సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (సెంటినరీ కాలనీ) జూన్ 25 :**

మత సామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగ మొహరం అని సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన పీరీల ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. భక్తులు పిరిలకు దట్టీలు, కుడకల పేరులు, కట్న కానుకలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేసిభక్తి శ్రద్ధలతో తమ మెక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఎపిఓ పల్లె మంజుల-తిరుమలరావు, పల్లె అమర, ఎండి.రహీమ్ పజల్, కెక్కర్ల రాములు, ధర్ముల సంజీవ్ కుమార్, లింగాల వినోద్, కెక్కర్ల నగేష్, ఉడుత అనీల్, కొడారి కుమార్, ఉడుత అల్లిబాపు, బెజ్జాల రాజేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

**-విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో విధులపై వివరణ**






**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 25 :** మాదకద్రవ్యాలబివ్యతిరేక అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ చైతన్య స్కూల్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా,విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసుల విధులు,వారి బాధ్యతలపై అవగాహన పెంపొందించుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో చిన్ననాటి నుండి పౌర బాధ్యతా భావం మరియు భద్రతపైన అవగాహన పెంచేలా పోలీసులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ అధికారులు విద్యార్థులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలిపి వారి అనుమానాలు తీర్చారు.ఈ సందర్భంగా ఎస్సై- 2రజాక్ మాట్లాడుతూ,ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసుల మరియు ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయనీ తెలిపారు.భవిష్యత్ తరాలకి బాధ్యత గల పౌరులుగా మారేందుకు ఇలాంటి కార్యక్రమం బలమైన పునాది అవుతాయి అని ఎస్ ఐ 2 రజాక్ పేర్కొన్నారు.

# ఈ నెల 27న వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహణ

**-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి), జూన్ 25 :** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో, భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ , స్కిల్ ఇండియా మిషన్, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లివరంగల్ కౌశల్ మహోత్సవం- 2026లిజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం జూన్ 27, 2026న వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ప్రాంగణంలో ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ జాబ్ మేళాలో 50కి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని, దీని ద్వారా సుమారు 5,000కు పైగా ఉద్యోగ ఖాళీలు, డ్యూయల్ స్కిల్లింగ్, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కెరీర్/నైపుణ్యాభివృద్ధి కోర్సుల మార్గదర్శకత్వం లభిస్తాయని, పదవ తరగతి, ఇంటర్మీడియట్, అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఆసక్తి గల అభ్యర్థులు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 88000 55555 ,8001239626 నంబర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### మత్తు పదార్థాల బారినపడిన

# బాధితులను పరామర్శించిన డీసీపీ

**-డీ-అడిక్షన్ సెంటర్‌లో ఆటవస్తువుల పంపిణీ**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 25 :** గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన బాధితులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడం,వారి మానసిక స్థితి, ప్రవర్తనలో సానుకూల మార్పులు తీసుకురావడం లక్ష్యంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌ను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డీ-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య




పరిస్థితి,వారికి అందుతున్న వైద్య సేవలు,చికిత్స పురోగతి గురించి వైద్యులు,సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల వ్యసనానికి గురైన వ్యక్తులు తిరిగి సమాజంలో గౌరవ ప్రదమైన జీవితాన్ని గడిపేలా అవసరమైన వైద్య, మానసిక,సామాజిక సహాయాన్ని అందించేందుకు పోలీసులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.చికిత్స పొందుతున్న బాధితుల కాలక్షేపం,మానసిక ఉల్లాసం, ఆలోచనా విధానంలో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అందించిన క్యారమ్ బోర్డులు,చెస్ బోర్డులు తదితర ఆటవస్తువులను డీసీపీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గంజాయి,ఇతర మత్తు పదార్థాల వ్యసనం నుంచి పూర్తిగా బయటపడేందుకు వైద్య చికిత్సతో పాటు మానసిక ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సహకారం,సమాజం నుంచి నిరంతర మద్దతు కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. వ్యసనానికి గురైన వారిని చిన్నచూపు చూడకుండా, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

### కస్తూర్బా గాంధీ పాఠశాలను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 25 :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకమై వారికి పాఠాలు బోధించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసు కుంటూ విద్యా ప్రమాణాల పై ఆరా తీశారు.అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.భోజన నాణ్యతను విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు.పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినుల కోసం అదనపు డార్మెటరీ అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి,ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, తహసీల్దార్, పాఠశాల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**-పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి**
**-ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి**
**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.. కరీంనగర్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పర్యవేక్షణ**

**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూన్ 25 :** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోలు , సూపర్వైజర్లు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా



నిర్వహించాలని ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.గురువారం సాయంత్రం కరీంనగర్ నగరంలోని 46వ డివిజన్ ప్రగతినగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు . బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల సేకరణ చేపడుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారు.. ఎన్ని గంటలకు ప్రారంభించారు. కార్యాచరణ ప్రణాళిక ఎలా రూపొందించుకుంటు న్నారు. త్వరగా పూర్తి చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఓటర్లతోనూ మాట్లాడారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్య లు తలెత్తిన వెంటనే పరిష్కరించుకుంటే కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అవసరమైతే ఇతర శాఖల సిబ్బందిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంక్షేమ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సేవలను కూడా వినియోగించుకునేలా చర్యలు తీసు కుంటామని చెప్పారు.ఒక నిర్దిష్ట షెడ్యూల్, ప్రణాళిక ప్రకారం ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లకు ఎన్యు మరేషన్ ఫారాలను అందజేయాలని ,అర్హులైన ప్రతి ఓటరుకు సమాచారం చేరేలా చూడాలని సూచించారు. ఎస్ఐ ఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రాజేష్,సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కోలేటిని సన్మానించిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** కమాన్ పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతిని గురువారం ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోలేటి మారుతిని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ ఘనంగా సన్మానించారు.ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని సొంత ఊరికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదగా కలుసుకుని ఘనంగా సన్మానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయనతో అన్నారు. ఆయనతోపాటు సన్మానించిన వారిలో కమాన్ పూర్ కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అప్సర్, మాజీ మైనార్టీ మండల అధ్యక్షుడు జావిద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడుపు రాజేశం బుర్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూన్ 25 :** ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితుడికి కరీంనగర్ గౌరవ ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థాన జడ్జ్ ఎస్. శివకుమార్ యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్ క్రైమ్ నం.09/2022, సెక్షన్లు 302, 201 ఐపీసీ కింద నమోదైన కేసులో నిందితుడు అసోడ అఖిల్ (21), పోరండ్ల గ్రామం, తిమ్మాపూర్ మండలంకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువ రించింది. ఈ కేసులో ఇతర నిందితులు ఏ-2,ఏ-3లను నిర్దోషులుగా ప్రకటించింది.కేసు వివరాలు: 2022 జనవరి 2న మన్నెంపల్లి గ్రామానికి చెందిన ఎడెల్లి వరలక్ష్మి (19) అదృశ్యమైనట్లు ఆమె దత్తత తల్లి బోయిని రాజమ్మ ఫిర్యాదు చేయడంతో మహిళ అదృశ్యం కేసు నమోదు చేశారు.దర్యాప్తులో నిందితుడు అఖిల్‌తో యువతికి ప్రేమ సంబంధం ఉన్నట్లు, వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చినట్లు గుర్తించారు.అదే రోజు దేవుని గుట్ట కొండ ప్రాంతానికి తీసుకెళ్లిన అఖిల్, వివాహ విషయమై తలెత్తిన వివాదంతో ఆమెను చున్నీతో గొంతు బిగించి హత్యచేసి, మృతదేహాన్ని అక్కడే వదిలివేసి,ఆధారాలు నాశనం చేసేందు కు మొబైల్ ఫోన్‌ను ధ్వంసం చేసినట్లు విచారణలో తేలింది.అనంతరం నిందితుడు పోలీసుల ఎదుట నేరాన్ని ఒప్పుకొని మృతదేహం,ఇతర ఆధారాల ను చూపించాడు. పోస్టుమార్టం, ఫోరెన్సిక్ నివేదికలు గొంతు బిగించడం వల్లే మరణం సంభవించినట్లు నిర్ధారిం చాయి.దర్యాప్తు అనంతరం నిందితుడు అఖిల్‌పై సెక్షన్లు 302, 201 ఐపీసీ కింద, అతని తల్లిదండ్రులపై సెక్షన్లు 302, 201 చదవవలసిన 109 ఐపీసీ కింద అభియోగ పత్రందాఖలు చేశారు .ఈ కోర్టులో గల పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిందితుల కు శిక్షలుపడేలా కృషి చేస్తున్న సీసీఆర్బి ఏసీపీ శ్రీనివాస్ జి,ఈ కేసును సమర్థ వంతంగా దర్యాప్తుచేసి నిందితుడి కి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి తిమ్మాపూర్ సీఐ కె.శశిధర్ రెడ్డి, ప్రస్తుత ఎల్ఎండీ కాలనీ ఎస్‌హెచ్‌వో ఎస్.డి.అన్వర్, అద నపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. ప్రతాప్, సీడీవో ఎం.శంకర్ (హెచ్‌సీ), సీఎంఎస్ ఏఎస్సై ఎం.సత్తయ్యలను సిపి గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రామాల్లో పీరీల సందడి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 25 :** కమాన్‌పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో మొహరం సందర్భంగా పీరీల సందడి నెలకొంది.మొహరం 8వ రోజు సందర్భంగా ఆయా గ్రామాల్లో అనగా గుండారం, జూలపల్లి,పేరా పల్లి,రొంపి కుంట, నాగారం ,తదితర గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయమే ఆయా గ్రామాల్లోని పీరీలను లేపి డబ్బుల మధ్య గ్రామాల్లో ఊరేగించారు.భక్తులు చాలామంది పీరీల వద్ద ముక్కులు చెల్లించు కున్నారు.కుల మతాలకు అతీతంగా ఈ వేడుకలను నిర్వహించుకున్నారు.రేపు గ్రామాల్లో మాట్కీలను తీసి పీర్ల వద్ద సమర్పిస్తారు.శనివారంతో మొహరం వేడుకలు ముగియనున్నాయి.